# రాజు యొక్క సేవకుడు

ఒక రోజు అక్బర్ మరియు బీర్బల్ గ్రామ సందర్శనకు బయలుదేరారు. వారు ఒక క్యాబేజి తోట గుండా వెళుతున్నారు.

"ఈ క్యాబేజి చాలా రుచికరమైనవి" అని అక్బర్ అన్నాడు. వెంటనే బీర్బల్- "నాకు కూడా చాలా ఇష్టం మరియు క్యాబేజి కూరగాయలన్నిటిలో కెల్లా రాజుగా పరిగణిస్తారు" అని అన్నాడు.

కొన్ని రోజుల తర్వాత వారు మళ్ళీ అదే క్యాబేజి తోట గుండా పోతున్నారు. ఈ సారి మహారాజు(అక్బర్) మొఖం అదోలా పెట్టి, "ఈ క్యాబేజి అంటే ఇష్టం ఉండేవి, కానీ ఇప్పుడు తినాలని లేదు" అని అన్నాడు.

వెంటనే బీర్బల్- "ఈ క్యాబేజి అసలే రుచికరంగా ఉండవు" అని అన్నాడు. ఆ మాట విన్న మహారాజు ఆశ్చర్య పోయాడు.

అక్బర్, బీర్బల్ తో- "పోయిన సారి నీవు ఈ క్యాబేజి కూరగాయలకు రాజు అన్నావుగా" అని అడిగాడు. అప్పుడు బీర్బల్- నేను ఒప్పుకుంటాను ప్రభూ!, కానీ నేను మీకు సేవకున్ని, కానీ క్యాబేజికి కాదు అని అన్నాడు.

ms badi.com

LIVEWORKSHEETS